క్లుప్తంగా

ఈపీ ఆపరేటర్ల వినతి

మణుగూరురూరల్: సింగరేణి ఈపీ ఆపరేటర్ల షూటబుల్ జాబ్ సమస్యను పరిష్కరించి యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపి ఆపరేటర్లు బుధవారం హైద రాబాద్‌లో డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సెం ట్రల్ మహేష్ ఎం సట్టికర్, సింగరేణి సీఅండ్ ఎండీ పీఏకి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆపరేటర్ల సంఘం నాయకులు నాసర్‌పాషా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ లో వివిధ ఓపెన్‌కాస్ట్ గనుల్లో పని చేస్తున్న ఈపీ ఆపరేటర్ల ప్రధాన సమస్య అయిన సూటబుల్ జాబ్‌ను పరిష్కరించాలని ఎన్నిసార్లు వినతిప త్రాలు సమర్పించినా.. నేటికీ పరిష్కారానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎంతోమంది ఆప రేటర్లు డిమోట్ అయి ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్ష ణమే చర్యలు చేపట్టాలని కోరారు.

నవమి ఏర్పాట్లపై సమీక్ష

మణుగూరురూరల్: ఈ నెల 30వ తేదీన నిర్వ హించే శ్రీరామనవమి పండుగ ఏర్పాట్లకై శేష గిరినగర్ అభయాంజనేయస్వామి దేవాలయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. శ్రీరామనవమి, అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు విజయవంతానికి సంబం ధించి కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్య క్షుడు వేముల లక్ష్మయ్య మాట్లాడుతూ.. శ్రీరామనవమి, అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలను ఆలయంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

జయప్రదం చేయండి

గుండాల: ఈ నెల 24న కలెక్టరేట్‌ను ముట్టడికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జోగ రాంబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ కుబేర్‌లో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల బిల్లు లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల వేతనాలు నిబంధనల ప్రకారం ఒకటో తేదీన చెల్లించాల్సి ఉండగా ఒక్కో జిల్లాకు ఒక్కో తేదీన చెల్లిస్తున్నా రని, దీంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందు లకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 31తేదీ లోపు అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై కలెక్టరేట్ ముందు చేపట్టే నిరసన కార్య క్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

డీఎస్పీ పూజలు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీ రిన భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ బుధవారం పూజలు చేశారు. స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించు కుని, ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయా నికి విచ్చేసిన డీఎస్పీకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రాల తో ఆశీర్వదించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట స్థానిక ఎస్సై షాహీన, పోలీసు సిబ్బంది ఉన్నారు.

వేతనాలు చెల్లించాలి

భద్రాచలంటౌన్: జిల్లాలోని ఎయిడెడ్ ఉపాధ్యా యుల జీతాలతో పాటు మేనేజ్‌మెంట్లలోని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు అన్నారు. పట్టణంలోని టీపీటీ ఎఫ్ కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఉపాధ్యాయులకు జీతాలతో పాటు పలురకాల బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 24న జిల్లా ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. బాకాయిలు చెల్లింపుల్లో పురోగతి లేకుంటే మార్చి 28న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి మహాధర్నా ఉంటుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సత్తిబాబు, రామాచారి పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి పలువురి పరామర్శ

అశ్వాపురం: మండల పరిధిలోని కల్యాణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా బుజ్జి భర్త, మాజీ ఉపసర్పంచ్ భూక్యా వీరయ్య అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెం దారు. వీరయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధ వారం వీరయ్య మృతదేహానికి పలువురు బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళులు అర్పించి సర్పంచ్ బుజ్జి కుటుం బాన్ని పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్, ఉపస ర్పంచ్ మేకల లక్ష్మణరావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లకావత్ రామారావు, ఎన్నా సంగీతరావు, ఐతం సత్యనారాయణ, వల్లెపోగు రాము, మాజీ ఉపసర్పంచ్ ఎన్నా సంగీతరావు, వార్డు సభ్యులు చల్లా రాజేష్, నాగేష్, నాయకులు చంద్రు, కాస్నా, శశి, సురే ష్ పాల్గొన్నారు.

‘శోభకృత్’ నామ వేడుకలు

శుభకృత నామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. శోభకృత్ నామ తెలుగు నూతన సంవ త్సర పండుగైన ఉగాదిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గాల్లోని వాడవాడలా ప్రజలు పండుగలో మునిగి తేలారు. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి, మామిడి తోరణాల తో ఇళ్లను అలంకరించుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి స్థానిక ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు పలువురికి పంచాంగాలు, రాశి ఫలాలు చూశారు. భక్తులు షడ్ రుచులతో ఉగాది పచ్చడిని తీర్థంగా పుచ్చుకున్నారు. రామాలయాల్లో తెల్లవారు జాము నుంచి సాయంత్రం వరకూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


భద్రాచలంటౌన్: పట్టణంలోని ఓ ఆలయంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న అర్చకుడు


మణుగూరుటౌన్: మణుగూరు మెజిస్ట్రేట్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయవాదులు


అన్నపురెడ్డిపల్లి: జానకీపురంలోని అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ములకలపల్లి: అభయాంజనేయస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకుడు


మణుగూరుటౌన్: పట్టణంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ బాధ్యులు


దుమ్ముగూడెం: నర్సాపురం లింగక్షేత్రంలో రుద్రాక్షమాలతో స్వామికి అలంకరణ


అశ్వాపురం: పూజలో ఉపసర్పంచ్ దంపతులు

శంకుస్థాపనకే పరిమితం..

- ముందుకు కదలని డ్రెయినేజీ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్
- మంత్రి శంకుస్థాపన చేసి మూడు నెలలు
- ఇప్పటికీ ప్రారంభంకాని టెండర్ల ప్రక్రియ


సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాల్సిన అశ్వాపురంలోని రహదారి..

అశ్వాపురం: మండల కేంద్రంలో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ, సెంట్రల్ లైటింగ్.. మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ప్రధాన రహ దారికి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణం శంకుస్థాప నకే పరిమితమైంది. మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేసి మూడు నెలలు గడిచినా టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభం కాలేదు. గత ఏడాది డిసెంబర్ 5న రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు తో కలిసి అశ్వాపురంలో రూ.4 కోట్లతో చింతిర్యాల క్రాస్ రోడ్డు నుంచి అశ్వాపురం ప్రధాన కేంద్రం వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, మొండికుంట గ్రామం లో 1.51 కోట్లతో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శంకు స్థాపన చేసి మూడు నెలలు గడిచినా ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలోనే ఉన్నాయనడం గమనార్హం. టెండర్ల ప్రక్రియ చేపట్టినా పనుల ప్రారంభానికి ఇంకా ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం, అధికారులు స్పందించి మండల కేంద్రంలో డ్రెయి నేజీ, సెంట్రల్ లైటింగ్, మొండికుంట గ్రామంలో డ్రెయినేజీ పనుల ప్రారంభానికి చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి

అశ్వాపురంలో రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ, సెంట్రల్ లైటింగ్ పనులకు గత డిసెంబర్ 5న మం త్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. మూడు నెలలు అయినా పనులు ప్రారంభించలేదు. పనుల ప్రారం భానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.
– బాణోత్ శారద, అశ్వాపురం సర్పంచ్

టెండర్లు కూడా ప్రారంభం కాలే..

మొండికుంట గ్రామంలో డ్రెయినేజీ నిర్మాణానికి మంత్రి, ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మూడు నెలలు గడిచింది. ఇంకా పనులు ప్రారంభం కాలేదు. టెం డర్లు కూడా ప్రారంభం కాకుండా డ్రెయినేజీ నిర్మాణం శంకుస్థాపనకే పరిమితం చేశారు.
– సురకంటి ప్రభాకర్‌రెడ్డి, మొండికుంట

త్వరలోనే టెండర్ల ప్రక్రియ

అశ్వాపురంలో డ్రెయినేజీ, సెంట్రల్ లైటింగ్, మొం డికుంటలో డ్రెయినేజీ పనులకు అతి త్వరలోనే టెండర్ల ప్రక్రియ చేపడుతాం. టెండర్లు ప్రక్రియ కాగానే పనుల ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటాం.
– రాంబాబు, ఆర్‌అండ్‌బీ ఏఈ

పార్టీ కార్యకర్తల బాధ్యత నాదే..


అశ్వారావుపేట: ఫ్లడ్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేటరూరల్: ప్రతి కార్యకర్తనూ కాపాడు కునే బాధ్యత తనదేనని అశ్వారావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మం డల పరిధిలోని వినాయకపురం గ్రామంలో ఎన్ లీలా ప్రసాద్‌తోపాటు పలు కుటుంబాలు బుధ వారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేర డంతో ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృ ద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరేం దుకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని, వారిని కంటికి రెప్పల కాపాడుతానని అన్నారు. కొంతమందికి మనస్పర్ధలు ఉన్నప్పటికీ వాటిని పక్కన పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాడియం సత్యవతి, ఉప సర్పంచ్ నల్లపు లక్ష్మీపతి, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకులు బండి పుల్లా రావు, మందపాటి మోహన్‌రెడ్డి, బిర్రం వెంకటేశ్వర రావు, వెంకన్న, చిన్నంశెట్టి నరసింహం, సత్యవరపు సంపూర్ణ పాల్గొన్నారు.

ఫ్లడ్‌లైట్ల ప్రారంభం..

అశ్వారావుపేట: మండలంలోని వినాయకపురం వద్ద ఉన్న చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర రూ.9 లక్షలతో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయించగా, వాటిని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కొద్ది రోజుల క్రితం ఆలయానికి వచ్చిన ఎంపీ రవిచంద్ర.. తన ఖర్చులతో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి, వాటిని ఏర్పాటు చేయించడం హర్షనీయమన్నారు. కార్యక్ర మంలో ఎంపీపీ శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నంశెట్టి వరలక్ష్మి, ఆలయ ఈఓ సూర్యప్రకాశ్ రావు, నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

ఎన్నికల షెడ్యూల్ ఖరారు

భద్రాచలంటౌన్: భద్రాచలం న్యాయవాదుల సంఘం (బార్ అసోసియేషన్) ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల అధికారి కె.విద్యాసాగర్ విడుదల చేసినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. భద్రాచలం బార్ అసోసియే షన్‌లో మొత్తం 94 మంది ఓటు హక్కు కలిగి ఉన్నట్లు అయన తెలిపారు.

యువజన సంఘం అధ్యక్షుడిగా వీరప్రసాద్


నియామకపత్రం అందుకుంటున్న వీరప్రసాద్

చండ్రుగొండ: బీసీ యువజన విభాగం నియో జకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని తుంగారం పంచాయతీ టేకులబంజర్ గ్రామానికి చెందిన పల్లె వీరప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు బుధ వారం నియామకపు లేఖను అందించారు. వీర ప్రసాద్ నియామకం పట్ల సంఘం మండల నాయకులు నాగరాజు, రాఘవులు, వెంకయ్య, నాగేశ్వరరావు, లింగయ్య, శ్రీకాంత్,వీరబాబు, కన్నయ్య హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు పనులు ప్రారంభం

దుమ్ముగూడెం: లక్ష్మీనగరం గ్రామంలోని దాసాంజనేయ ఆలయ సందులో ప్రభుత్వం అందజేసిన రూ.4 లక్షల నిధులతో 95మీటర్ల పొడువున నిర్మించే సీసీ రోడ్డు పనులను ఎంపీ టీసీ మద్ది వనజ బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదకరంగా గుంత

మణుగూరు పట్టణంలోని పాత పెట్రోల్ బంక్ ఎదురుగా సుందరయ్యనగర్‌కు వెళ్లే రహదారిలో ఓ గుంత ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఎవరైనా వాహనదారులు ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదానికి గురైనట్టే. ప్రమాదకరంగా ఉన్న ఈ గుంతను పూడ్చివేయాలని సుందరయ్యనగర్ వాసులు డిమాండ్ చేస్తున్నారు.
- మణుగూరురూరల్



ప్రశ్నించాల్సిన అధికారి:
మురళి, మున్సిపల్ కమిషనర్, మణుగూరు
ఫోన్ నంబర్: 9849909514

వైభవంగా ముత్యాలమ్మ ఊరేగింపు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని పాత ఎల్‌ఐసీ ఆఫీస్ రోడ్‌లోని ముత్యాలమ్మ అమ్మవారి ఊరేగింపును బుధవారం వైభవంగా నిర్వహిం చారు. ముందుగా శోభకృత్ నామ ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భారీగా తర లివచ్చిన భక్తుల నడుమ మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారిని గోదావరి నదికి తీసుకెళ్లారు. అర్చకులు పవిత్ర గోదావరి నదిలో అమ్మవారికి అభిషేకం కార్యక్రమాన్ని శాస్త్రోత్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రధాన ఆలయంలో ప్రతిష్ఠించిన తరువాత దూప దీప నైవే ద్యాలు సమర్పించేందుకు భక్తులు భారీగా తరలివ చ్చారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు హరిచం ద్ర నాయక్, కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశా ధికారి రామకృష్ణ, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


భద్రాచలంటౌన్: పట్టణంలోని అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

మర్కోడులో ఎల్లమ్మ బోనాలు

గుండాల: ఉగాది వేడుకను పురస్కరించుకుని ఆళ్లప ల్లి మండలం మర్కోడులో ఎల్లమ్మ తల్లికి బోనాల పండుగ నిర్వహించారు. గౌడ కులస్తులు ఊరేగింపు గా బోనాలతో వెళ్లి ఎల్లమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుల్లతో నృత్యా లు చేస్తూ వేడుకలను ఘనంగా జరిపారు.

అలరించిన శాస్త్రీయ నృత్యాలు


నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులు

బూర్గంపాడు: సారపాకలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమం లో చిన్నారుల శాస్త్రీయ నృత్యాలు అలరించాయి. ఆలయం తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని వేడుకలను జరిపారు. కార్యక్రమంలో భద్రాచ లానికి చెందిన అభినయ నాట్య అకాడమీ ఆధ్వర్యం లో చిన్నారులు భరతనాట్య, కూచిపూడి నృత్యా లను అభినయించారు. చిన్నారులను, నృత్య శిక్షకు డిని నిర్వహకులు ఘనంగా సత్కరించారు.

శ్మశానవాటికకు దారేది?


అశ్వాపురంలోని వైకుంఠధామం

అశ్వాపురం: మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్మశానవాటికకు వెళ్లేందుకు దారి లేక స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చింత లచెరువు దగ్గరలో ప్రభుత్వం వైకుంఠదామాన్ని సుందరంగా తీర్చిదిద్దినా కనీసం దారి సౌకర్యం లేదు. ఎవరైనా చనిపోతే వెళ్లేందుకు ఊరి మధ్యలో నుంచి వెళ్లాల్సి వస్తుందని, ఊర్లలో శుభ కార్యాలు జరుగుతున్న సమయంలో ఇబ్బంది పడుతున్నా మని స్థానికులు వాపోతున్నారు. శ్మశానవాటికకు చింతలచెరువు వరకు కొంత దారిని కొందరు ఆక్ర మించారని, గత 10 ఏళ్లుగా రెవెన్యూ అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని అశ్వాపురం ఎస్సీ కాలనీ వాసులు చెబుతున్నారు. ఉన్నతాధి కారులు స్పందించాలని కోరుతున్నారు.

జాతరకు పోటెత్తిన భక్తజనం


కుంకుళ్లమ్మ అవతారంలో అమ్మవారు..

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో జాతర ఉత్సవాలు, ఉగాది పర్వదినం సందర్భంగా బుధవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నైవేథ్యాలు సమర్పించారు. ముందుగా అమ్మవారికి అర్చకుల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహిం చి, అభిషేకాలు చేశారు. అమ్మవారి విగ్రహాన్ని కోలాట నృత్యాలతో వైభవంగా పుర వీధుల్లో ఊరే గించారు. ఉగాది పండుగ నేపథ్యంలో వివిధ ప్రాం తాల నుంచి భక్తులు అధికంగా తరలిరాగా, ఆల యాలు భక్తులతో నిండిపోయింది.

కుంకుళ్లమ్మ అవతారంలో..

వినాయకపురం వద్దగల చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయంలో సాగుతున్న జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు భక్తులకు కుంకు ళ్లమ్మ అలంకరణలో దర్శనం ఇచ్చారు. తెల్లవారు జామునే అమ్మవారిని కుంకుళ్లమ్మ అలంకరణలో ముస్తాబు చేయగా భక్తులు అమ్మవారిని దర్శించు కొగా, అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి నైవేథ్యా లు సమర్పించారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే..

ఉగాది పర్వదినం, ముత్యాలమ్మ తల్లి జాతర నేప థ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం ఉదయం అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద దేవాదాయ శాఖ అధికారులు, అర్చ కుల ఆధ్వర్యంలో ఆలయ సంప్రదాయ పద్ధతుల తోపాటు, కొమ్ము నృత్యాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని వివిధ రకాల పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బిర్రం రమాదేవి, ఈఓ సూర్య ప్రకాశ్‌రావు, బీఆర్ ఎస్ నాయకులు బండి పుల్లారావు, మందపాటి మోహన్‌రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు, వెంకన్న పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై పట్టింపేది?

- విచ్చలవిడిగా వినియోగం
- అధికారుల పర్యవేక్షణ కరువు
- పర్యావరణానికి పొంచివున్న ముప్పు


పట్టణంలో ఓ ఖాళీ ప్రదేశంలో పడేసిన ప్లాస్టిక్ కవర్లు

భద్రాచలంటౌన్: భద్రాచలం డివిజన్‌లో ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ విచ్చలవిడిగా పెరిగిపో తోంది. అధికారుల పర్యవేక్షణ లోపం, ప్రజల నిర్ల క్ష్యం పర్యావరణానికి ముప్పు తీసుకొస్తోంది. గతే డాది జూలై నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువు లు, ప్లాస్టిక్ కవర్లపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధిం చింది. అయినప్పటికీ ప్లాస్టిక్ వినియోగం విచ్చల విడిగా కొనసాగుతోంది. అధికారులు మాత్రం నిమ్మ కునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కేంద్రం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విధించిన మొదట్లో హడా వుడి చేసిన అధికారులు ఇప్పుడు పత్తా లేరు.

అమలుకాని నిషేధం

కేంద్ర ప్రభుత్వం గతేడాది జూలై 1 నుంచి ప్లాస్టిక్ నిషేధిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఒకసారి వాడే ప్లాస్టిక్ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం, నిల్వ చేయడం, పంపిణీ, విక్రయం, వినియోగాన్ని నిషేధి స్తున్నట్లు ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తు వులు నిషేధం పరిధిలోకి వస్తాయని తెలిపింది. అయితే ప్రతీ అవసరానికి ప్లాస్టిక్ వినియోగానికి అలవాటుపడిన ప్రజలు అన్నింటికీ ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వినయోగిస్తున్నారు. పట్టణంలోని ఖాళీ స్థలాల్లో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్యాకింగ్ కవర్లు అధికంగా కనిపిస్తున్నాయి. మురుగునీటి కలువల లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలతో వ్యాధులు విజృంభిస్తున్నాయి. మరోవైపు ప్లాస్టిక్ కవర్లను మూగజీవాలు తిని మృత్యువాత పడుతున్నాయి.

తూతూమంత్రంగా దాడులు

నిషేధిత ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై నిఘా ఉంచేందుకు జిల్లా అధికారులు పట్టణాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. వీరు పట్టణ పరిధిలో ప్లాస్టిక్ వినియోగం, నిల్వ ప్రదేశా లు, విక్రయ దుకాణాలు, దిగుమతులు పంపిణీపై దృష్టి సారిస్తారు. అంతే కాకుండా ఎవరైనా ప్లాస్టిక్ వినియోగిస్తే తక్షణమే జరిమానా విధిస్తారు. ప్లాస్టిక్ ఉత్పత్తి యూనిట్లు, విక్రయదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా విధిస్తారు. కానీ ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడంలేదు. అధికారులు మాత్రం నామమాత్రంగా దాడులు చేస్తూ.. ఏదో ఒక దుకాణ యజమానికి జరిమాన విధించి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అవగాహన కల్పించరా..?

ప్లాస్టిక్ నిషేధం అమలైన మొదట్లో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలోని చిరువ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి వివ రించారు. అంతే కాకుండా ప్రధాన సెంటర్లు, హోటళ్లు, దుకాణాల వద్ద ప్లాస్టిక్ వస్తువులు వాడ రాదని బోర్డులు ఏర్పాటు చేశారు. తరువాత అధికారులు దీనిపై దృష్టి సారించకపోవడం వాడకం మళ్లీ పెరిగిపోయింది. ఇప్పటికైనా అధికారులు పట్టణంలోని ప్రధాన మార్కెట్లలో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. నిషేధత ప్లాస్టిక్ అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గంll నుండి రాత్రి 8-00 గంll లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.
బి. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 80742 70476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. శేషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎ. దుర్గాప్రసాద్ - 79979 58226 | టోల్ ఫ్రీ నెం.: 1800 270 1083
సాక్షి – పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమన శుభాకాంక్షలు అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
టి. రాజేష్ - 90102 23783
ఉ. నాగేశ్వరరావు - 97054 44183
యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416